# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

## దేశవ్యాప్త సమ్మె సందర్భంగా డిచ్ పల్లిలో భారీర్యాలీ, సభ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో డిచ్ పల్లి రైల్వే స్టేషన్ వద్ద నుండి బస్టాండ్ వరకు ర్యాలీ జరిపి, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సభ నిర్వహించారు. టీయుసీఐ జాతీయ నాయకులు వనమాల కృష్ణ, జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్య లు మాట్లాడుతూ ఈరోజు సమ్మెలో దేశవ్యాప్తంగా 30 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ, ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ






విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు, కనీస పెన్షన్ 9 వేలు అమలు చేయాలన్నారు. విబిజి రామ్ జి పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, యుటియుసి నాయకులు అనిల్, రాములు, ఏఐసిసిటియు నాయకులు ఖాజా మొయినుద్దీన్, వివిధ కార్మిక సంఘాల నాయకులు కిషన్, మురళి, మల్లికార్జున్, గంగాధర్, సాయినాథ్, భారతి, సాయిరెడ్డి, కిరణ్, సాయిబాబా, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్దన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ని టీబి ముక్తభారత్‌గా మార్చాలి

## జిల్లా క్షయ నియంత్రణ అధికారి దేవి నాగేశ్వరి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : 2030 సంవత్సరం కల్లా భారత దేశంలో ఒక్క క్షయ వ్యాధిగ్రస్తుడు లేకుండా టిబి ముక్తభారత్ గా మార్చడం మన అందరి లక్ష్యమని జిల్లా క్షయ నియంత్రణ అధికారి దేవి నాగేశ్వరి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీహెచ్సి లోని వైద్యాధికారులకు క్షయ నియంత్రణలో భాగంగా గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఫరెన్షియల్ టిబి కేర్ మాడ్యూల్, సై -- టీబీ, క్షయ రహిత గ్రామపంచాయతీ అనే అంశాలపై చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ నిర్ధారణ అయిన రెండు





నెలల లోపు ఎక్కువ మరణాలు జరుగుతున్నాయని, వారికి వివిధ రకాలైన నిర్ధారణ పరీక్షలు చేసి రెడ్ ఫ్లాగ్ లో పెట్టాలని అన్నారు. అదే విధంగా అనుమానితా క్షయ రోగులకు సై టీబి ఇంజక్షన్ ఇవ్వాలని తెలిపారు. అదే విధంగా క్షయ రహిత గ్రామపంచాయతీలుగా జిల్లాలో 22 గ్రామపంచాయతీలను గుర్తించామని పేర్కొన్నారు. అదే విధంగా ప్రతి గ్రామంలో టీబి ముక్త భారత్ పై విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ అశోక్, పిఓఎన్ సిడి డాక్టర్ వెంకన్న, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓలు డాక్టర్ రవీందర్, డాక్టర్ అశ్విని, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ శిఖర, కోఆర్డినేటర్ నరేష్, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఓ విశాల, వివిధ పిహెచ్ సి ల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

## అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా నిర్వహించి? ?అర్హులందరికీ న్యాయం చేస్తాం

## రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, బతుకమ్మ : రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్వోమల్సూర్‌లతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి



జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాడి, జిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు, 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661, 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు.అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200 డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ,జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మండల స్థాయిలో 28,650 మం జూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకో వాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రజా స్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభు త్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొంగు లేటి స్పష్టం చేశారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



మోర్తాడ్, బతుకమ్మ :మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో కుటుంబ సభ్యులను కోల్పోయిన పలువురు ఆత్మీయుల కుటుంబాలను గురువారం మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. మోరాడ్ మండలంలోని సుంకేట్ గ్రామానికి చెందిన ఆత్మీయులు గడ్డం వినోద్ రెడ్డి తల్లి కాలం చేయడంతో వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సుంకేట్ గ్రామానికి చెందిన విలాసాగర్ భాస్కర్ గల్ఫ్ లో ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీను పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం



బాన్సువాడ, బతుకమ్మ : మాజీ జడ్పీటీసీను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే పోచారం గురువారం పరామర్శించారు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ హెగ్డోల్లీ గ్రామం పుప్పాల శంకర్ ఈ నెల 8వ తేదీన ద్విచక్ర వాహనంతో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రిలో వైద్యులతో వాకబు చేసి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ పార్టీ వ్యతిరేక కార్యకలపాలు మానుకోవాలి



బాన్సువాడ, బతుకమ్మ : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, రుద్రూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ పార్టీ వ్యతిరేక కార్యకలపాలు మానుకోవాలని మండల కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. పోతంగల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అని చెప్పుకుంటున్న ఆయన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడికి మద్దతు తెలపకుండా ప్రత్యర్థులతో చేతులు కలపడం ఏంటని వారు ప్రశ్నించారు.ఇలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు మానుకోవాలని హితవు పలికారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడమే కాకుండా సొంత బలం నిరూపించుకోవడానికి కాసులు బాలరాజుపై ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన తీరును వారు తప్పుబట్టారు. ఈ కార్యక్రమంలో ఏంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు గంధపు పవన్, ఎజాజ్ ఖాన్, నిరడి గంగాధర్, గంట్ల విఠల్, కేశ వీరేశం, గంధపు రాజు, మన్సూర్, నాభి, శ్రీనివాస్ రావు, దాన్ రాజ్, సాయిలు, కాలిక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.